ఆపరేషన్ కోసం ఎమ్మెల్సీ కవిత ఆపన్నహస్తం



నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం ఉట్ పల్లి గ్రామానికి చెందిన గిరిజన నిరుపేద విద్యార్థి దియావత్ ఈశ్వర్(13) కంటి నరాల, వెన్నుముకకు సంబంధించిన వాటితో ఇబ్బందులు పడగా తల్లిదండ్రులు కుమారుడిని హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు బాలుడిని పరీక్షించి ఆపరేషన్ చేయాలని చెప్పడంతో వారు గ్రామ పెద్దల ద్వారా ఎమ్మెల్సీ కవితను సంప్రదించారు. స్పందించిన ఎమ్మెల్సీ కవిత ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,50,000/- మంజూరి చేశారు.అత్యవసర సమయంలో నిధులు మంజూరిచేసి ఆదుకున్న ఎమ్మెల్సీ కవితకు విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం 12 జులై 2023

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : డీపీవో



జీపీ కార్మికులతో మాట్లాడుతున్న డీపీవో

నవతెలంగాణ-పిట్లం

గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్లు చేపడుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారి సమస్యలు తెలుసుకున్న ఆయన.. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట డిఎల్‌పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ బ్రహ్మం, సెక్రటరీ యాదగిరి, వార్డు సభ్యులు బొడ్ల రాజు , సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు అప్పుల్లో..
విద్యార్థులు తిప్పల్లో



మధ్యాహ్న భోజనం లేక ఇంటికి వెళ్తున్న మోర్తాడ్ జడ్పీటీసీ విద్యార్థులు

- జిల్లాలో మధ్యాహ్న భోజనం బంద్
- నిధులు విడుదల చేయడంలో సర్కారు జాప్యం
- ఇంటి నుంచి టిఫిన్లు తెచ్చుకున్న స్టూడెంట్స్
- నిధులు ఇచ్చే వరకు వంటచేయబోమంటున్న కార్మికులు

నవతలెంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

మధ్యాహ్న భోజన కార్మికులకు ఎనిమిది నెలలుగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం బంద్ చేశారు. జిల్లాలో రెండు రోజులుగా విద్యార్థులు ఇంటి నుంచి టిఫిన్ బాక్సులు తీసుకొస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల కాకపోవడంతో అంతిమంగా పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే లక్షల అప్పుల్లో కూరుకుపోయిన కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఎప్పుడు విడుదల చేస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఇటీవల మూడు కోట్ల వరకు విడుదల చేసినట్టు



రెంజల్‌లో భిక్షాటన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ప్రకటించినప్పటికీ.. ఇప్పటికీ కార్మికుల ఖాతాలో నిధులు జమ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొత్తం 9 కోట్లు నిధులు విడుదల కావాల్సి ఉంది. పైగా కార్మికులకు చెల్లిస్తున్న వెయ్యి రూపాయల గౌరవ వేతనం సైతం 4 నెలలుగా విడుదల చేయలేదు. కార్మికులకు మూడు వేల వేతనం చెల్లిస్తామన్న సీఎం కేసీఆర్ హామీ కూడా అమలుజరగడం లేదు.

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో 2220 స్కూళ్లలో సుమారు 4 వేల పైచిలుకు కార్మికులు మధ్యాహ్న భోజనం అందజేస్తున్నారు. కానీ సర్కారు 2022 అక్టోబర్ నుంచి నిధులు విడుదల చేయలేదు. కోడిగుడ్డు బిల్లులతో పాటు భోజన బిల్లులన్నీ పెండింగ్ ఉన్నాయి. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే కార్మికులకు సర్కారు నుంచి రూ.9 కోట్ల మేర నిధులు రావాల్సి ఉంది. కామారెడ్డిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయాలని గత కొన్ని నెలలుగా ఎంఈఓ నుంచి జిల్లా మంత్రి వరకు విన్నపాలు అందజేసినా పట్టించు కునే నాథుడు కరువ య్యాడు. ఇప్పటికే అప్పులు తీర్చే దారిలేక కొంతమంది పారిపోయిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో కార్మికులు సమ్మె బాట పట్టారు. సమ్మెకు సంబంధించిన నోటీసులను కూడా పది రోజులు ముందుగా అందజేసినా సర్కారు నుంచి స్పందన కరువయ్యింది. సమ్మె నోటీసులు ఇచ్చిన తరు వాత తూ తూ మంత్రంగా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. 1 నుంచి 8వ తరగతి వరకు వంట బిల్లులు రూ.98,62,000, 9-10 తరగతులు ఖర్చు రూ.89,64,900, కోడిగుడ్డు బిల్లులు రూ.1,16,20,200 విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ ప్రకటన జారీ చేసి కూడా ఐదు రోజులవుతున్నా ఇప్పటి వరకు కార్మికుల ఖాతాల్లో నగదు జమకాలేదు.

ఇంటి నుంచి బాక్సులు..

కార్మికులు సమ్మె బాట పట్టడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా స్కూళ్లల్లో మధ్యాహ్న భోజనం బంద్ అయ్యింది. ప్రస్తుతం విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకుని తింటున్న పరిస్థితి ఉంది. ఇక నిరుపేద విద్యార్థుల పరిస్థితి ఘోరంగా ఉంది. కనీసం మధ్యాహ్నం ఒక్క పూటైనా కడుపునిండా తిందామంటే సర్కారు నిధులు విడుదల చేయకపోవడంతో భోజనం బంద్ అయిన పరిస్థితి ఉంది. ఇక మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో ఆందోళనలు, ధర్నాలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సీఎం హామీమేరకు పెరిగిన వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే చర్యలు వీడాలని డిమాండ్ చేస్తున్నారు.



టిఫిన్ బాక్సులు తెచ్చుకొని భోజనం చేస్తున్న ముప్కాల్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న ఎంఈవో

నవతెలంగాణ-రామారెడ్డి

ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేయాలని మండల విద్యాధికారి యోసేఫ్ సూచించారు. మండల కేంద్రంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యోసేఫ్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల, ఏకరూప దుస్తుల పంపిణీ, పిల్లల హాజరు శాతం పై చర్చించారు. విద్యార్థులకు చిత్రముఖ ప్రక్రియలతో పాటు చదవడం, రాయడం తప్పకుండా రావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బసవరాజు, రాజులు, గోవర్ధన్ రెడ్డి, అరుంధతి, ప్రభుదేవ్, సి ఆర్ పి మహమ్మద్, యుగేందర్, వివిధ పాఠశాలలను ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు చలో కలెక్టరేట్

- మధాహ్న భోజన కార్మికుల బకాయిలు బిల్లులు చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధాహ్న భోజన కార్మికుల బకాయిలు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు(బుధవారం) చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఎంఈఓ కార్యాలయం వద్ద రెండవ రోజు టోకెన్ సమ్మె సందర్భంగా మండల ఎడ్యుకేషనల్ అధికారి రామారావు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు 2022 మార్చి బడ్జెట్ సమా వేశాల సందర్భంగా వేతనాలు పెంచుతు న్నట్లు సీఎం ప్రకటించినప్పటి నుండి ఎరియర్స్‌తో సహా జీఓ నెం. 8 ప్రకారం చెల్లించాలని, కొత్తమెనూ సవరించాలని, పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయ పాత్రకు అప్పజెప్పడాన్ని విరమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శేఖర్ సురేందర్ సుమలత పర్వవ్వా మైమునా, లక్ష్మీ రజియా బేగం మా లక్ష్మి పోచకల తదితరులు పాల్గొన్నారు.

108లో కవలలు జననం



కవలలు జననం

నవతెలంగాణ-కోటగిరి

గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్తుండగా 108లోనే ప్రసవించగా, కవలలు జన్మించారు. కోటగిరి ఉమ్మడి మండలంలోని పోతంగల్‌కు చెందిన గర్భిణీకి పురుటి నొప్పులు రావడంతో మంగళవారం ఉదయం 108కు ఫోన్ చేశారు. కోటగిరి ఆసుపత్రికి తీసుకురాగా అక్కడ నుండి బోధన్ ఆసుపత్రికి అక్కడనుండి నిజామాబాద్‌కు రిఫర్ చేయడంతో 108 సిబ్బంది తరలిస్తుండగా.. నొప్పులు ఎక్కువ కావడంతో సారంగాపూర్ వద్ద నార్మల్ డెలివరీ చేయడంతో కవలలు జన్మించారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆందోళన చెందగా ఈఎంటి గంగారం, పైలెట్ కలీం వారిని ఓదార్చే సుఖ ప్రసవం చేయడంతో ఆనందం వ్యక్తం చేసి, 108 సిబ్బందిని అభినందించారు. అనంతరం నిజామాబాద్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు.

రైస్ మిల్లులో డబ్బులు వసూలు

నవతెలంగాణ-భిక్కనూర్

రైస్ మిల్లులో మీడియా అని చెప్పి బెదిరించి డబ్బులు ఇవ్వకుంటే అక్రమ కేసులు పెడతామని బెదిరించిన ఘటన మండలంలోని కాచాపూర్ గ్రామంలో శ్రీ వెంకటరమణ రైస్ మిల్లులో చోటు చేసుకుంది. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సంగమేశ్వర గ్రామానికి చెందిన వడ్ల రాజేందర్, రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన దాసరి నాగరాజు, అన్నారం గ్రామానికి చెందిన కుక్కల రాజు ముగ్గురు వ్యక్తులు కాచాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటరమణ రైస్ మిల్లు వద్దకు వెళ్లి మీడియా పేరు చెప్పి లక్ష రూపాయలు డబ్బులు ఇవ్వాలని లేనిచో అక్రమ కేసులు పెడతామని బెదిరించినట్లు బాధితులు తెలిపారు. మీడియా పేరు చెప్పి దౌర్జన్యానికి పాల్పడి మాపై దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు.

ఏఎంసీని సందర్శించిన జమ్ము కాశ్మీర్ బృందం

- ఈనామ్ విధానంపై ఆరా



ఈనామ్‌లో పంటల విక్రయాలపై ఆరా తీస్తున్న బృందం సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ని జమ్మూ కాశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ హార్టి కల్చర్ ప్లానింగ్ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ అగ్రికల్చర్ సొసైటీ డైరెక్టర్ వికాస్ శర్మ, అసిస్టెంట్ డైరెక్టర్ అన్యత్ ఊల్ల ఖంఫ్డీ, మార్కెటింగ్ ఆఫీసర్ విజ అత్రి మంగళవారం సందర్శించారు. ఈనామ్ ప్రక్రియలో జరిగే లావాదేవీలు రైతులకు, ట్రేడర్స్ కి, కమిషన్ ఏజెంట్ లకు, ఏఎంసీకి ఏ విధంగా ఉపయోగపడుతుంది.. దానితో పాటు రైతులకు, మార్కెట్ కమిటీకి ఎలా సులభ తరంగా మారింది..? ఈనామ్ ఉపయోగించడంతో రైతులు అధిక ధర వచ్చిన వారికే అమ్ముకునే అవకాశం తదితర అంశాలను తెలుసుకున్నారని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటేశం, గ్రేడ్ 2 సెక్రటరీ విజయ్ కిషోర్ తెలిపారు. వారికి పూర్తి సమాచారం అందించామని తెలిపారు.

డ్రయినేజీ కూల్చీ.. రాద్ధాంతం

కాంగ్రెస్ నాయకులపై సర్పంచ్ ఆగ్రహం



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామంలోని డ్రైనేజీని వారే కూల్చివేసి, గ్రామ పంచాయతీ పాలకవర్గం పనిచేయడం లేదని, కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సర్పంచ్ పాల లావణ్య మల్లేష్ అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ నిధులు, గ్రామ అభివృద్ధి పై చర్చించారు. అనంతరం లావణ్య మల్లేష్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో సహకరించవలసిన ప్రతిపక్షం, అనవసరపు రాధాంతాలు చేయడం మంచిది కాదని, గత 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించి గ్రామానికి ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామాన్ని కెసిఆర్ ప్రభుత్వమయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంకేసీఆర్‌తో దళితుల అభ్యున్నతి

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రికి ఘన సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సమాజంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అసమానతలకు గురవుతున్న దళిత జాతి అభ్యున్నతి కోసం మనసుపెట్టి పనిచేసే మహనీయ వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రతి దళిత కుటుంబం పైకి రావాలనే తపనతో ప్రపంచంలోనే మరెక్కడా లేనివిధంగా రాష్ట్రంలో దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి దళిత కుటుంబానికి తప్పనిసరిగా దళిత బంధు పథకం దశలవారీగా అమలై తీరుతుందని భరోసా కల్పించారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో మంగళ వారం డాక్టర్ బాబు జగ్జీవన్ రాం, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో దళితరత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ,



దళితరత్న బిరుదు ప్రదానం చేస్తున్న మంత్రి వేముల

అంబేద్కరిజాన్ని నూటికి నూరు శాతం పుణికి పుచ్చుకున్న వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఓట్ల రాజకీయాలతో సంబంధం లేకుండా, గడిచిన డెబ్బై ఏళ్లలో ఏ ప్రభుత్వాలు చేయనివిధంగా అణగారిన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు, వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్.లింబాద్రి మాట్లా డుతూ, ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారు ఉన్నత విద్య అభ్య సించేలా ప్రోత్సహిం చాలని హితవు పలికారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తూ అనేక చర్యలు చేపడుతోందని అన్నారు. దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన 30 మందికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి దళితరత్న అవార్డులు ప్రదానం చేశారు. నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులైన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్.లింబాద్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నగర మేయర్ నీతూ కిరణ్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం పాపయ్య, దళిత సంఘాల ప్రతినిధులు నాంపల్లి, బాబురావు, విద్యాసాగర్, శ్రీనివాస్, గైని గంగారం, ప్రముఖ విద్యావేత్త మారయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ ఇచ్చుడు తెల్వదు..
24 గంటలు ఇస్తుంటే ఆరోపణలా..?

- బీఆర్‌ఎస్ నాయకుల ఆగ్రహం
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-విలేకరులబృందం

కాంగ్రెస్ పార్టీకి సాగుకు నిరంతర కరెంట్ ఇవ్వరాదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇస్తుంటే ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు, రైతులు మండి పడ్డారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు, పలువురు రైతులు మంగళవారం ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు.





లింగంపేట్ : మోతేలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న రైతులు, నాయకులు.. రామారెడ్డిలో దిష్టిబొమ్మ దహనం

లింగంపేట్ : మండలంలోని మోతే గ్రామంలో రైతు వేదిక వద్ద బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ రైతుల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన మాట్లాడాల్సిన రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని అనడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని రాను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు ప్రజలకు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు అజ్మీర్ లక్ష్మణ్ మైపాల్ రెడ్డి భూపతి ఆశ్రఫ్ అలీ రైతులు పాల్గొన్నారు.



తాడ్వాయి : కృష్ణాజివాడిలో నిరసన తెలుపుతున్న రైతు నాయకులు

తాడ్వాయి : తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ అందిస్తుంటే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నారాయణరెడ్డి, నాయకులు కాసర్ల రాజేందర్, పరమేష్, రాజనర్సు, జంగం లింగం పాల్గొన్నారు.

కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాలే మోడీ, షా లక్ష్యం

- ఐక్యంగా ఉద్యమించి కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి : కార్మిక సంఘాల నాయకుల పిలుపు



మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్పోరేట్ కంపెనీల యజమానులను మోడీ, అమిత్‌షా ప్రభుత్వాలు కాపాడుతున్నాయని కార్మిక సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. నాయకులు నూర్జహాన్ , వై ఓమయ్య, భూమయ్య, సుధాకర్ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలోని ఉన్నటువంటి కార్మిక వర్గంపై రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దాడి తీవ్రతరం చేసిందని ఈ దేశంలో కొంతమంది పెట్టుబడుదారుల స్వలాభం కోసం దేశ సంపదను కార్మిక వర్గ శ్రమను దోచిపెడుతుందని దుయ్యబట్టారు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయకుండా కులం మతం ప్రాంతం జాతీయత పేరుమీద కార్మిక వర్గం ఐక్యం కాకుండా విచిన్నం చేసే ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చి కార్మిక వర్గ హక్కులను కాలరాశి కట్టు బానిసలు చేసి పెట్టుబడుదారి వర్గానికి దోచుకునే విధంగా సులభతరం చేసిందని తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణతో పాటు రాజ్యాంగాన్ని దేశాన్ని కాపాడుకోవడానికి కార్మిక వర్గం పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, ఏఐటియుసి అధ్యక్షులు నర్సింగ్ రావు, టిఎఫ్‌టియు జిల్లా నాయకులు శివ, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవాబ్ అలీ జంగ్ జయంతి నివాళి



ఎస్సారెస్పీ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-మెండోరా

నవాబ్ అలీ జంగ్ బహదూర్ 146 జయంతి పురస్కరించుకొని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కార్యాల యంలో తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఈఈ అక్బర్ ఉద్దీన్ మాట్లా డుతూ నవాబ్ అలీ జంగ్ బహదూర్ హైదరాబాద్ పరిధిలో చీఫ్ ఇంజనీర్‌గా కొనసాగి సమయపాలన అంకితభావంతో విధులు నిర్వహించి నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఈ లాల్ సింగ్, డిఈఈలు శంకర్, గంగభూషణ్, రఘుపతి, గణేష్, ఎఈఈలు అక్తరుద్దిన్, శ్రీనయన, వంశీ, మాణిక్యం, సారిక , రాము సర్కిల్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీఐ 2వ దఫా అడ్మిషన్లకు ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఉపాధి కల్పన, శిక్షణ శాఖ వారి పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో (ఐ.టి.ఐ.) ఉచితంగా అడ్మిషన్ పొంది, వివిధ పారిశ్రామిక కోర్సులలో శిక్షణ పొందడానికి 2023 సంవత్సరానికి 2 దఫా (ఫేజ్) అడ్మిషన్లకు దరఖాస్తులను ఈనెల 12 నుండి 31 వరకు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) బాలుర ప్రిన్సిపాల్ ఎం.కోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు పైబడిన అభ్యర్థులు అర్హులని, అడ్మిషన్లకు వయస్సు పరిమితులు లేదని, నోటిఫికేషన్, వివిధ కోర్సుల విద్యార్హతలకు వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9948195654, 9490057403 నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఏర్గట్ల

రైతులకు 24 గంటల కరెంట్ ఎందుకు?, 3 గంటల కరెంట్ చాలు' అని రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దహనం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి అధ్యక్షులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్‌పై నుంచి పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

అపార్ట్‌మెంట్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నగరంలోని గంగస్థాన్-1లో కొత్తగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. దెగ్లూర్ నుంచి పని చేయడానికి వచ్చిన షేక్ రహీం (33) ప్రమాదవశాత్తు కిందపడడా బలమైన గాయాలవడంతో ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. తండ్రి షేక్ మోయిన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహంతం రైల్వే గేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని అభంగపట్నం శివారు మహంతం రైల్వే గేట్ వద్ద గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమయింది. సమాచారం మేరకు స్థానిక వీఆర్ఏలు సంఘటన స్థలం వద్దకు వెళ్లి చూడగా గుర్తుతెలియని వ్యక్తి రైల్వే ట్రాక్ శివారులో మృతి చెంది ఉండటంతో రైలు నుండి పడిపోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. రైల్వే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

వృద్ధుడు అదృశ్యమయ్యాడు. వివరాలిలా ఉన్నాయి.. రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 40 మంది వ్యవసాయ కూలీలు గత నెల 28న వరి నాట్లు వేసేందుకు వచ్చారు. అయితే తేదీ ఈ నెల 7నుంచి చత్రపాల్ (59) అనే వ్యక్తి కనబడటం లేదు. మిగతా వ్యవసాయ కూలీలు వెతికినా.. ఆచూకీ లభించలేదు. ఈ విషయంలో అతని తమ్ముడి కొడుకైన రామ్‌చరణ్ ఫిర్యాదు మేరకు ఎస్సై లింబాద్రి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని ముషీర్‌నగర్ గ్రామానికి చెందిన అల్లిపు ఎల్లవ్వ (40) ఈనెల 9న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి నుంచి వెళ్ళిపోయింది. భర్త అల్లిపురాములు ఫిర్యాదు మేరకు ఎస్ఐ నరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేజ్‌వీల్ ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-విలేకరుల బృందం

మోర్తాడ్ : మండలంలోని తిమ్మాపూర్ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా కేజ్‌వీల్ ట్రాక్టర్ నడుపుతున్నారని సమాచారం మేరకు దాడి చేసి మూడు టాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై ముఖ్యం రాజు తెలిపారు.

ధర్పల్లి : రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రెండు కేజ్‌వీల్ ట్రాక్టర్‌లను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించినట్టు ఎస్ఐ వంశీ కృష్ణరెడ్డి తెలిపారు.

సిరికొండ : మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన జింక అజయ్ కుమార్ తండ్రి ఈశ్వర్ సోమవారం తన కుబోటో ట్రాక్టర్ కేజీ వీల్స్‌తో రోడ్డుపైన నడిపించుకుని, తీసుకుని వెళుతుండగా స్థానిక ఎస్సై నర్సింలు తూంపల్లి నుంచి పాకాల వరకు పెట్రోలింగ్ చేస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. సుమారుగా 6 కిలోమీటర్ల వరకు తారు రోడ్డును ధ్వంసం చేశాడని, కేజీ వీల్స్‌కు పట్టీలు లేకుండా నడపడంతో రోడ్డు ధ్వంసం అయినట్లు తెలిపారు. సదరు అజయ్ కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా అర్గుల్ రాజేశ్వర్



నవతెలంగాణ-ధర్పల్లి

ధర్పల్లి గ్రామభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా అర్గుల్ రాజేశ్వర్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షునిగా అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శిగా కుప్ప గంగాధర్, కోశాధికారిగా ఆవుసుల రాము, కార్యదర్శి దేవతి లక్పతి, సభ్యులుగా దాసు, గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

పోడు పట్టాల్లో సాంకేతిక లోపాలు సరిచేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని గిరిజనులకు వచ్చిన పోడు పట్టాలలో సాంకేతిక లోపాలు ఉన్నాయని వాటన్నింటిని సరిచేసి మిగిలిపోయిన లబ్దిదారులకు కూడా పోడు పట్టాలు త్వరలోనే ఇచ్చే విధంగా చూడాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి ఎంపీపీ రమేష్ నాయక్, సిరికొండ ఎంపీపీ రాజేందర్, రూరల్ ఎంపీపీ అనూష ప్రేమ్‌నాయక్, పలు మండలాల జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

వికలాంగుల సమావేశం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మండలంలోని వికలాంగుల సమావేశాన్ని మంగళవారం వికలాంగుల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని నిజామాబాద్ రూరల్ కన్వీనర్ కుంట మహిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మున్సిపల్ కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని భోజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు నిత్యం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి పాత కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అలీమ్, మున్సిపల్ ఇంజనీర్‌లు వంశీ కృష్ణ, సాగర్, డీఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈలు ఇనాయత్ కరీం, శంకర్, టీఎల్‌టీయూ జిల్లా అధ్యక్షులు కె.మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్‌డీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్‌బాబు
- 2వ రోజుకు నిరవధిక సమ్మె



ఆర్మూర్ : సంఘీభావం తెలుపుతున్న నాయకులు



కంఠేశ్వర్ : జిల్లా కేంద్రంలో..

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఆర్మూర్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మధ్యాహ్నం భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని అనేక సంవత్సరాలుగా తమ సమస్యలు అడుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి పెంచిన జీతాన్ని రూ.3వేలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. పెంచిన జీతాన్ని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాటివిటీ సౌకర్యం కల్పించాలని, అధికారుల వేధింపులు మానుకోవాలని, వంట పాత్రలు కొత్తవి ఇప్పించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల ఉద్యమాన్ని ఇంకా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, మండల కార్యదర్శి సుజాత, బాజమ్మ జయ, భవిత, సాయమ్మ, దేవాలయ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల భిక్షాటన

రెంజల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని వ్యాపార హోటల్‌ల వద్ద బిక్షాటన చేశారు. మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. గత తొమ్మిది నెలలుగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 3000 రూపాయల గౌరవ వేతనాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నేడు జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, స్థానిక నాయకులు సుమేధ, శిరీష, సావిత్రి, గంగమణి, అశోక్, స్వరూప, నరసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సాయమ్మ, స్రవంతి, లక్ష్మి, గంగామని, పుష్ప మండలంలోని అన్ని గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగంగాధర్ మాట్లాడారు.

జీపీ కార్మికుల బాధ తెలుసుకోండి

- 6వ రోజుకు చేరిన సమ్మె



నవీపేట్ : అంబేద్కర్ విగ్రహానికి వినతినిస్తున్న కార్మికులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఎడపల్లి : ప్రభుత్వం జీపీ కార్మికుల బాధలను తెలుసుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా కన్వీనర్ జంగం గంగాధర్ అన్నారు. మండలంలోని ఎడపల్లి మేజర్ పంచాయతీ ప్రాంతంలోని అంగడి బజార్ క్లీన్ చేయడానికి వచ్చిన ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఎంపీటీసీ షేక్ జావిద్ బాబా, 8వ వార్డు నెంబర్ శేఖర్‌ను గ్రామపంచాయతీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జంగం గంగాధర్ మాట్లాడారు. పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులతో పాటు సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆయన అన్నారు. జేఏసీ మండల నాయకులు గంగరాజు, పద్మ కుంట సంతోష్, పాండు, రాజు, సంఘం నాయకులు గరిగింట్ల శ్రీనివాస్, స్వామి కార్మికులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : ఆరవ రోజు సమ్మెలో భాగంగా డిచ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మురళి, గంగాధర్, ఇందల్‌వాయి సీఐటీయూ అధ్యక్షులు మ్యాదరి గంగారాంలు మాట్లాడారు. కార్యక్రమంలో కారోబార్ సంగం నాయకులు రవి, పోశెట్టి, ప్రసాద్, కార్మికులు భాస్కర్ ముత్తన్న, గంగాధర్, భూమయ్య, రాజేందర్, అశోక్, రవి, రమేష్, దుర్గా, సుజాత, గంగారాం, మల్లయ్య గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కోటగిరి : మండల కేంద్రంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సమ్మె రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ విటల్ గౌడ్, అధ్యక్షులు భూమయ్య, కావ్య, అనిత, రమేష్, రమణమ్మ, ఉషారాణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి : మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ఐఎఫ్‌టీయూ, జేఏసీ రాష్ట్ర నాయకులు ఎండీ ఖాజామోహినుద్దీన్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.పద్మ, నాయకులు వి.బాలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు బకారం చిన్న గంగారం, పి.వై.ఎల్ మండల అధ్యక్షులు బి.సాయిలు, మల్కి సంజీవ్, కార్మికులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పంచాయతీ కార్మికుల వినతి..

నవీపేట్ : గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆరు రోజులుగా పంచాయతీ సిబ్బంది సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. కార్యక్రమంలో కారోబార్ యూనియన్ అధ్యక్షులు లక్క గంగాధర్, రంజిత్, నరేష్, మేకల ఆంజనేయులు రాములు, పోశెట్టి తదితర కార్మికుల పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలో జీపీ కార్మికులు ఆరవ రోజు సమ్మెలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యా సంస్థల బంద్

- విజయవంతం చేయండి
- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యారంగం సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విఘ్నేష్, అనిల్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా నాయకులు గోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అధ్యక్షులు రఘురాం, అంజలి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ తదితరులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బోధన్ టౌన్ : బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బోధన్ పట్టణంలో ఉషోదయ కాలేజీ గేటు ముందు బంద్ పోస్టర్లను వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఏఐఎఫ్‌డిఎస్ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ ఎండి మోసీన్, ఎస్ఎఫ్ఐ బోధన్ కన్వీనర్ సాయి ఇతర నాయకులు పాల్గొన్నారు.

వర్ని: పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి పీడీఎస్‌యూ వర్ని ఏరియా కార్యదర్శి లకవత్ గోపాల్ మాట్లాడారు. నాయకులు చిన్న, విష్ణు, రాజేష్, సంతోష్, శేఖర్, నాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్ల పండగ సంబరాలు



నవతెలంగాణ-సిరికొండ

సీత్ల భవానీ పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం సిరికొండ యూత్ మండల అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో కిషన్ నాయక్, రవి నాయక్, మోహన్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అడ్మిషన్ విద్యార్థులకు 6 ఈవెంట్లు పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మిగతా 4 ఈవెంట్లు ఈ నెల 15న తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపెట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో 4వ, 5వ తరగతి స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్‌లో అడ్మిషన్లకై మంగళవారం ఉదయం 9 గంటల నుండి నాగారంలోని రాజారాం స్టేడియం లో జిల్లా స్థాయి ఎంపికలు జిల్లా యువజన క్రీడల అధికారి జె.ముత్తన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన ఎంపికలో మొత్తం 45 మంది బాలురు, 17 మంది బాలికలు పాల్గొన్నారని, అందులో మొత్తం 10 ఈవెంట్లలో, 6 ఈవెంట్లు ఎత్తు, బరువు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కిలో మెడిసిన్ బాల్ పుట్ ఈవెంట్స్ మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన 4 ఈవెంట్లు 30 మీటర్స్ ఫ్లైయింగ్ స్టార్ట్, షటిల్ రన్, 800 మీటర్స్ రన్, మెడికల్ టెస్ట్ ఇవెంట్లు నిర్వహించుటకు వాతావరణం అనుకులించనందున ఈనెల 15న నిర్వహిస్తారని మంగళవారం హాజరైన బాల బాలికలు మాత్రమే 15న హాజరై మిగిలిన 4 ఈవెంట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9701177144కు సంప్రదించాలని అన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-ముప్కాల్

జూన్ 19వ తేదీలోపు నూతనంగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొంది, ఇది వరకు 'రైతు బీమా' పథకానికి దరఖాస్తు చేసుకోని 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు ఇప్పుడు 'రైతు బీమా' పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని, అదేవిధంగా గతంలో పట్టాదారు పాస్‌బుక్ ఉండి ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని రైతులు కూడా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం కురుమ సంఘాల వారికి రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని కోరుతూ మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘం మండల అధ్యక్షుడు దేవ్‌రావు, బోధన్ కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు వీరయ్య, కురుమ సంఘం మండల అధ్యక్షుడు మేడి రవి, చంద్రకాంత్, బీరయ్య, మల్లేష్, దేవేందర్, సురేష్, నాగేష్, మల్లేష్, జ్ఞానేశ్వర్, సాయిగొండ, నడిపి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

14న యువ పోరాట యాత్రను విజయవంతం చేయండి

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 14వ తేదీన నిజామాబాద్ నగరంలో కొనసాగే యువ పోరాట యాత్రను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ భవన్ నందు సమావేశం నిర్వహించి మాట్లాడారు.

లండన్‌లో ఘనంగా బోనాలు



బోనంతో చిన్నారి



బోనాల పండుగలో మహిళలు..

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

గత 14 సంవత్సరాలుగా లండన్‌లో బోనాలు జరుపుకుంటున్న సందర్భంగా ఈ సంవత్సరం కూడా లండన్‌లోని బోనాల పండుగను ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. లండన్‌లోని హాస్‌లో లక్ష్మి నారాయణ స్వామి టెంపుల్‌లో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఓవర్సీస్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను మరవకుండా ఇటు వంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లండన్ ఎన్నారై ఫోరమ్ అధ్యక్షుడు ప్రమోద్ అంతటి, జనరల్ సెక్రెటరీ సుధాకర్ గౌడ్, మహిళలు శౌరి గౌడ్, మీనాక్షి అంతటి, జయశ్రీ, వాణి, దీప్తి, బోనం సౌజన్య, సవిత, పిల్లలు ఆర్యహి గౌడ్, రుద్రాంష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయండి

- ఫీజు బకాయిలను విడుదల చేయాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, ఫీజు బకాయిలను విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా నిజామాబాద్ నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, జిల్లా ప్రధానకార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనిల్, విఘ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంజలి, రఘురాం, ఏఐఎస్బీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, ఏఐఎఫ్డిఎస్ జాతీయ కన్వీనర్ రాజశేఖర్, విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు ఎస్కే అషర్, మహేష్, కుషాల్, గోపాల్, సలీం, విలాస్, శివరాజ్, మనోజ్, దేవిక, గజనంద్, దీపిక, రవి, తేజ, సందీప్, శేకర్, విష్ణు, రాజు, నిఖిల్, ఆసిఫ్, శివ, విజయ్, చరణ్, సాయి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT : NIZAMABAD
O.S.No. 214 OF 2023

Between :
GONE DAYANAND .... Plaintiff

AND
1. The TAHASILDAR/MRO NIZAMABAD(NORTH)
2. All concerned .... Defendants

PUBLIC NOTICE

Whereas the above named plaintiff filed above suit for declaration to declare the plaintiff as Legal Heir of Late GONE SHANTHA , who died on : 04.02.2023, in respect of the suit schedule 'A,B&C' properties i.e (1) bearing house number6-22-880, admeasuring 100 Sq.yards ,83.61 Sq.Meters, and (2)open plot No.(3) admeasuring 150 Sq.yards ,125.41 Sq.Meters ,old municipal no 3-3-300,49/1 and part of new municipal no3-3-3073-3-307/8 ,situated at Gayatri Nagar, kukatpally, Nizamabad, within the municipal corporation limits of Nizamabad and also (3) open plot No.(3) admeasuring 150 Sq.yards ,125.41 Sq.Meters ,old municipal no 3-3-300,49/1 and part of new municipal no3-3-3073-3-307/8 ,situated at Gayatri Nagar, kukatpally, Nizamabad, within the municipal corporation limits of Nizamabad and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 17.07.2023 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// **By Order of the court** //

A.JANCY LAKSHMI
Advocate
FLAT NO.202,IIND FLR ,
HIMASHIVA APARTMENTS
ADVOCATE SHIVAM ROAD,
HYDERABAD

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్వాయికి చెందిన పురం సిద్ధ రాములు మస్కట్లో మృతి చెందగా, వారి కుటుంబానికి ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, రూ 5000 ఆర్థిక సహాయాన్ని, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి తో కలిసి అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.... గల్ఫ్ కార్మికుల ఆదుకొనడానికి, ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కాటేపల్లిలో బోర్ డ్రిల్లింగ్ పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్యతో సతమవుతమవుతుండటంతో కాలనీవాసులు స్థానిక బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శివకుమార్ పటేల్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన తక్షణమే స్పందించి మండల పరిషత్ నిధుల నుండి బోరు మంజూరు చేయినట్టుచినట్టు తెలిపారు. ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి కృషితో బోరు మంజూరైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి సాయిలు, ఉపసర్పంచ్ జానీ, అశోక్ మమ్మద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఏటికేడు పెరుగుదల..

- రాకాసిపేట్ స్కూల్‌లో స్ట్రెంత్ 861 మంది విద్యార్థులు
- సరిపడా ఉపాధ్యాయులు, తరగతి గదులు లేక ఇక్కట్లు
- అర్ధాంతరంగా నిలిచిన మరుగుదొడ్ల పనులు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుండటంతో పలు చోట్ల స్కూళ్లల్లో అడ్మిషన్‌లు పెరుగుతున్నాయి. అయితే అందుకు అనుగుణంగా వసతులు, ఉపాధ్యాయులను నియమించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలోనే విద్యార్థుల నమోదులో రెండవ స్థానంలో పేరుగాంచిన బోధన్ పట్టణంలోని రాకాసిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉన్న వారికి సరిపడా ఉపాధ్యాయులు మాత్రం ప్రభుత్వం నియమించడం లేదు. దాంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ఇప్పటివరకు 861 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంకా రోజురోజుకు అడ్మిషన్లు వస్తూనే ఉన్నాయి. దాంతో ఒక్కొక్క తరగతిలో 45 నుంచి 50 మంది విద్యార్థులు ఉంటున్నారు. 9వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 58 మంది విద్యార్థులు ఉన్నారు. దాంతో విద్యార్థులు కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల సమస్యను గుర్తించిన ఉపాధ్యాయులు వారిని సెక్షన్ లుగా విభజించారు. ఇలా పాఠశాలలో అన్ని తరగతులు కలిపి 20 సెక్షన్లు చేశారు. కానీ సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు విద్యాబోధన అందడంలో ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. పాఠశాలలో ఒకే ఒక్క హిందీ ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులకు బోధించడం ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా పరీక్షల సమయంలో వారి పేపర్లను దిద్దడానికి ఆయన తీవ్ర అవస్థలు పడవలసి వస్తుంది. ఇంత పెద్ద పాఠశాలలో కనీసం ప్రధానోపాధ్యాయుని పోస్ట్ కూడా లేదు. అది కూడా ఖాళీగా ఉండడంతో తెలుగు ఉపాధ్యాయులు రాజేశ్వర శర్మను ఇన్చార్జిగా బాధ్యతల అప్పగించారు.



రాకాసిపేట్ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

తరగతి గదుల కొరత..

ఈ పాఠశాలలో 861మంది విద్యార్థులు చదువుకోడానికి ఇబ్బంది కావడంతో 20 సెక్షన్లుగా విభజించారు. ఆ విద్యార్థులు కూర్చోవడానికి ప్రభుత్వం మరో నాలుగు తరగతి గదులను మంజూరు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలలో ఫిజిక్స్ -1, బయోసైన్స్ -2, హిందీ -1 ,ఉర్దూ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ల్యాబ్, లైబ్రరీ నిర్వహణకు మరో రెండు గదులు కావాలని విద్యార్థుల కోరుతున్నారు.

500 మందికి మూడే టాయిలెట్లు..

పాఠశాలలో 6 నుండి పదవ తరగతి వరకు సుమారుగా 500 మంది బాలికలు ఉంటారు. వారికి తగినట్లు మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మన ఊరు మనబడిలో మరుగుదొడ్ల మంజూరు అయి పనులు సగం వరకు జరిగాయి. నిధులు రాలేక గుత్తిదారు మరుగుదొడ్ల నిర్మాణం పనులు నిలిపియడంతో అది అసంపూర్తిగా మారింది. దాంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణమే విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు, నూతన మరుగుదొడ్ల నిర్మాణం పనులు తక్షణమే పూర్తి చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమ్మె నోటీసు



సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

మధ్యాహ్న భోజన నిర్వాహకులు గురువారం నుండి సమ్మె చేస్తున్నట్లు మండల ఎంఈఓ యోసేఫ్ కు సమ్మె నోటీసును మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు ప్రమీల మాట్లాడుతూ.. గత 8 నెలల నుండి ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు చెల్లించవలసిన బాకీలను చెల్లించాలని, 3000 రూపాయల వేతనాన్ని వెంటనే అమలు చేసి, అందించాలని, గుడ్లు ధరను పెంచి మధ్యాహ్న భోజన నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



యాత్రవాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-పిట్లం

సీపీఎస్ ఉద్యోగుల యాత్ర వాల్‌పోస్టర్‌లను మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయ ఆవరణలో సీపీఎస్ సంఘ అధ్యక్షుడు రూప్ సింగ్ ప్రధాన కార్యదర్శి రమేష్, తహసీల్దార్ రామ్మోహన్ రావు తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 తర్వాత నియమకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింప చేస్తున్న నూతన పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరన చేయాలని డిమాండ్ చేస్తూ.. 'అభినహి తో కబీ నహి' అనే నినాదముతో ఈనెల 16 నుండి 31 వరకు పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అందుకుగాను సంకల్ప రథయాత్ర సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రామకృష్ణ, ఉపాధ్యక్షురాలు కల్పన, సేవత భాయి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల రాజీనామా పర్వం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని పలు బీజేపీ కార్యకర్తలు మంగళవారం రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షులకు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు గత నాలుగు సంవత్సారాలుగా భారతీయ జనతా పార్టీ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పనిచేశామని, కానీ పలు కారణల దృష్ట్యా పార్టీనీ వీడితున్నట్టు తెలిపారు. రాజీనామా చేసినా వారిలో జీవన్ కుమార్ వడ్ల ఐటీ సెల్ అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్లారెడ్డి, సోమయ్య బిచ్కుంద బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, నీల రవి ఐటీ సెల్ మండల కన్వీనర్ ఏల్లారెడ్డి, రవి మహేశ్వరం బిజెవైయం మండల ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, హరికృష్ణ బిజెవైయం ఐటీ సెల్ మండల కన్వీనర్ ఎల్లారెడ్డి,పిట్ల బాల్ బీజేపీ గ్రామ అధ్యక్షులు మొఘులంఖడ్, కొంద్ర సాయిబాబా బీజేపీ గ్రామ ఉపాధ్యక్షులు అల్మాజిపూర్, బాల్ రాజ్ బిచ్కుంద బిజెవైయం గ్రామ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, సిద్దు ఊరటి బీజేపీ గ్రామ కార్యవర్గ సభ్యులు రాజీనామా చేశారు.

ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ

నవతెలంగాణ-మద్నూర్

నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యులు ఆరోగ్య సిబ్బంది కలిసి ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



ఇంటింటా ప్రచారం చేస్తున్న వడ్డేపల్లి సుభాశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇందిర నగర్ మంగళవారం హత్ సే హత్ జోడో కార్యక్రమంలో భాగంగా పల్లె పల్లె కు కాంగ్రెస్ గడప గడపకు సుభాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ప్రతి గడప గడప కు తిరుగుతూ వారి సమస్యలు వింటు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు చేసే పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింహులు, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్టు

- జుక్కల్ సర్పంచ్ బొంపెలి రాములు



మొక్కలు నాటుతున్న సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్టు అని జుక్కల్ సర్పంచ్ బొంపెలి రాములు అన్నారు. మంగళవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డుకు ఇరువైపుల హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ప్రతి కుటుంబానికి ఆరు మొక్కలు అందజేస్తున్నామని, వాటిని నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ , ఉప సర్పంచ్, ఎఫ్ఏ, గణేష్ పటేల్, ఉపాదీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫిజియోథెరపీ శిబిరం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించి వికలాంగ విద్యార్థులకు వైద్యులు వెంకటస్వామి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి యోసేఫ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు సురేశ్‌గౌండ

నవతెలంగాణ-పిట్లం/రాజంపేట్/భిక్కనూర్

గ్రామపంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సురేశ్‌గౌండ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అడివప్ప, పంచాయతీ కార్మికులు కొండ సుభాష్, పత్తి బాలమని , నర్సమ్మ , పత్తి సుశీల , ఎస్ . సాయిలు , ఆరేటి పోచయ్య , అంకం శీను , చెవుల శీను తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

రాజంపేట్: రాజంపేట్ మండల కేంద్రంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది ఆరవ రోజు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం వారు ర్యాలీగా వెళ్ళి డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 60 జి ఓ వెంటనే అమలు చేసి, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, భీమా వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బద్రప్ప, ఉపాధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి సోపాన్, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రవి గౌడ్, శివ కుమార్, సంతోష్, రమేష్, శ్రీనివాస్, రాజు, నరేష్, శ్యామల, నర్సింలు, వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



రాజంపేట్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి

భిక్కనూర్ : భిక్కనూర్ మండలంలోని గత ఆరు రోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అంతకుముందు సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు యాదగిరి, మండల అధ్యక్షులు శ్యామ్, ఉపాధ్యక్షులు సిద్ధ రాములు, కార్యదర్శి స్వామి, 18 గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వైద్య సేవలను వినియోగించుకోవాలి

- పీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం సందర్శించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు అందుతున్న ఎనిమిది రకాల వైద్య సేవలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 8 రకాల వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సేవలు అందిస్తున్న తీరును మహిళలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంతృప్తిని వ్యక్తం చేశారు.

మెడికల్ కళాశాల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

కామారెడ్డి పట్టణంలోని మెడికల్ కళాశాల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి మెడికల్ కళాశాల నిర్మాణం పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

నేడు విద్యాసంస్థల బంద్

- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : వామపక్ష విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నేడు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కామారెడ్డిజిల్లా కేంద్రంలో మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, పిడియస్‌యు, యస్ఎఫ్ఐ, ఏఐయాప్‌డీయస్, ఏఐయస్‌బి, బివిల ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. సంక్షేమ హాస్టల్లో చదువుతున్నటువంటి పేద మధ్య తరగతి విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలి, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి విటల్, ఏఐఎఫ్ డిఎస్ జిల్లా కార్యదర్శి ఫయాజ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆల్తాఫ్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు దినేష్ సరి చందు, జిల్లా నాయకులు సచిన్, నవీన్, బి వై ఎం జిల్లా అధ్యక్షుడు బుల్లెట్ లతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.




బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థిసంఘాల నాయకులు

బోనాల పండుగ సందడి

నవతెలంగాణ-లింగంపేట్/మద్నూర్

లింగంపేట్ మండలంలోని ఐలాపూర్‌లో కురుమ కులస్తులు మంగళవారం ఆదిపరాశక్తి మత్తడి పోచమ్మకు గంప బోనాలు తీశారు. ప్రతి ఏటా ఆనవాయితీగా జులై మొదటి మాసంలో గంప బోనాలు తీస్తున్నట్టు తెలిపారు. ఇందులో బాగానే ఐలాపూర్ గ్రామానికి చెందిన కురుమ కులస్తులు ఇంటింటికి గంపలో బోనం పెట్టుకొని ఐలాపూర్ నుండి డోల్ సప్పుడు మధ్య లింగంపేట్ ప్రధాన వీధుల గుండా పెద్ద వాగు సమీపంలోని మత్తడి పోచమ్మ ఆలయం వరకు ఊరేగింపు కొనసాగింది. కార్యక్రమంలో మల్లయ్య, సాయిలు, బైరయ్య, సాయిలు, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రంలో మంగళవారం గ్రామ దేవతలకు బేడల వారీగా ఘనంగా బోనాల నైవేద్యాలు సమర్పించారు. ప్రతేడులాగా వైభవంగా నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండే విధంగా చల్లగా చూడాలని కోరుకున్నారు.



లింగంపేట్‌లో

సాంప్రదాయబద్ధంగా శీత్ల పండుగ

నవతెలంగాణ-రామారెడ్డి

గిరిజన సంప్రదాయ పద్ధతిలో మంగళవారం మండలంలోని గోకుల్తాండాలో శీత్ల పండుగను నిర్వహించారు. గిరిజన ఆరాధ్య దైవాలకు నైవేద్యం సమర్పించి, పిల్లా పాపాలు, పాడిపంట, పశువులు చల్లగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలితా లింబాద్రి నాయక్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



శీత్ల పండుగలో గిరిజనులు

మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో పాల్గొని ప్రజాప్రతినిధుల నివాళి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సాంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్ల కేశవ్ అంతరెడ్డి రవీందర్‌రెడ్డి గత కొంతకలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందగా.. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. డిచ్‌పల్లి మాజీ జడ్పీటీసీ కులాచారి దినేష్ కూమార్, సర్పంచ్‌లు సంఘం మండల అధ్యక్షులు అంతిరెడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిగాల గణేష్‌గుప్తా మాటలకే పరిమితం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బిగాల గణేష్ గుప్తా మాటలకే పరిమితమయ్యాడని, చెతలు లేవని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. 37వ డివిజన్ సంజీవయ్య కాలనీలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కరిపే గుండాజి శ్రీనివాస్‌తో కలిసి సమస్యలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. నాయకులు జ్యోతి మురళి, రాకేష్, సంజయ్ పురోహిత్ నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్ పంప్‌హౌస్ సందర్శించిన మహిళా రైతులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్, కమ్మర్‌పల్లి గ్రామాలకు చెందిన మహిళా రైతులు ముప్కాల్ పంప్‌హౌస్‌ను మంగళవారం సందర్శించారు. ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి ఆధ్వర్యంలో రెండు గ్రామాల నుంచి ఐదు బస్సుల్లో మహిళా రైతులతోపాటు రైతులు ముప్కాల్ పంపు హౌస్ వద్దకు తరలి వెళ్లారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు పునర్జీవ పథకంలో భాగంగా ముప్కాల్ పంప్‌హౌస్ ద్వారా కాళేశ్వరం గోదావరి జలాలను ప్రాజెక్టులోకి ఎత్తిపోసే తీరును పరిశీలించారు. పంప్ హౌస్‌లోకి వెళ్లి రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తిపోసే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు ఏనుగు పద్మ రాజేశ్వర్, గడ్డం స్వామి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లుక్క గంగాధర్, పెరుమాండ్ల రాజాగౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముప్కాల్ తరలివెళ్తున్న రైతులు

దళిత రత్న అవార్డు అందుకున్న పలువురు

నవతెలంగాణ-కోటగిరి

ఉమ్మడి మండలంలోని పలువురికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులు మంగళవారం అందజేశారు. అందుకున్న వారిలో లింగాపూర్ సర్పంచ్ దేగం హనుమంతు, సుద్దులం సర్పంచ్ గోపు సాయిలు, లోకల్ ఛానల్ రిపోర్టర్ గైక్వాడ్ రాము, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎ.నగేషం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దేగం సాయిలు అందుకున్నారు. వివిధ రకాలుగా ఉమ్మడి మండలంలో సేవలందిస్తున్న వీరికి అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు



అవార్డుతో పలువురు

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం 12 జులై 2023

ఢిల్లీ పర్యటనలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-బోధన్‌టౌన్

ఢిల్లీ వెళ్లిన సంధర్భంగా మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ ఇంఛార్జి కేసీ వేణు గోపాల్‌ను, ఏఐసీసీ కోశాధికారి పవన్‌కుమార్ బన్సల్‌ను మంగళవారం కలిశారు. వారిని కలిసిన సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపైన చర్చించారు. తర్వాత ఢిల్లీలో ఉన్న తెలంగాణ ఇంఛార్జి జనరల్ సెక్రటరీ మాణిక్ రావు ఠాక్రేను, ఏఐసీసీ సెక్రెటరీ ఇంఛార్జి రోహిత్ చౌదరిని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలపైన, కాంగ్రెస్ పార్టీ కార్యాచరణపైన చర్చించారు.

తాగునీరు సరిగ్గా శుద్ధికరణ చేయండి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

తాగునీరు సరిగ్గా శుద్ధికరణ చేయాలని కోరుతూ బోధన్ పట్టణంలో శివసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు, అలాగే మున్సిపల్ చైర్ పర్సన్‌కు మంచినీటి సమస్యపై బోధన్ శివసేన పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతం గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బండారుపల్లి రవి కిరణ్, ఉపాధ్యక్షులు మధుబాబు, సీనియర్ నాయకులు పాండవుల భూమయ్య, నర్సింలు, ప్రీతంగౌడ్, బిల్లా విజయ్, రాజు, శ్రీకాంత్, నాయకులు లోకేష్ గౌడ్, లింగం అజయ్ శివసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నిమిషానికి జనాభా పెరుగుదల

- జనాభా నియంత్రణపై అవగాహన

నవతెలంగాణ-విలేకరుల బృందం

ప్రతి నిమిషానికి ప్రపంచ జనాభా పెరుగుతోందని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

కంఠేశ్వర్ : గూపన్‌పల్లిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ హైస్కూల్లో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి అవగాహన కల్పించినట్టు క్లబ్ అధ్యక్షులు జి.రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లబ్ మాజీ అధ్యక్షులు, న్యాయవాది ఎల్.గోపాల్‌రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచ జనాభా నిమిషానికి పెరుగుతోందని తెలిపారు. భారత్ ఇటీవలే చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించి మొదటి స్థానంలోకి రాగా, చైనా రెండో స్థానానికి దిగిందని వివరించారు. ఐక్యరాజ్యసమితి కూడా ప్రపంచ జనాభాన్ని నియంత్రించాలని ఉద్దేశంతో ఉందని వారికి అన్ని దేశాల సహకారం కూడా అవసరమని తెలియజేశారు. అనంతరం డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ప్రధాన కార్యదర్శి యన్.ప్రసన్న కుమారి, కోశాధికారి ఇందూరి శ్రీనివాస్, క్లబ్ సర్వీస్ డైరెక్టర్ బాబురావు, కార్య నిర్వహణ అధికారి సాగర్ మలాని, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి.బి.కృష్ణమూర్తి, ఆకుల అశోక్, మనోజ్‌పటేల్, భరత్ పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శకుంతలాదేవి, సిబ్బంది ఆత్మీయులు ఆకుల సందీప్, కిరణ్ పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి : జనాభా నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

జనాభా నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

కమ్మర్‌పల్లి : మండలంలోని బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా నియంత్రణపై చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సువరిండెండెంట్ సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వల్ల ప్రజలకు కలిగే నష్టాలను, జనాభా పెరుగుదల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. జనాభాను నియంత్రించేందుకు ఆడవాళ్లు, మగవాళ్లు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నియంత్రణ లేకుండా జనాభా పెరిగితే అది దేశ అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని అన్నారు. అధిక జనాభా వల్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా కుంటుపడుతుందని తెలిపారు. చిన్న కుటుంబాలే చింతలేని కుటుంబాలుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సక్కారం అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు, పీఈటి గంగాధర్, ఏఎన్ఎంలు రూప, అరుణ, ఆశ వర్కర్లు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సలీం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ..

రెంజల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, కరిపి రవీందర్, పీహెచ్ఎన్ రాణి, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వేల్పూర్ : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కె.వీణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీల శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతి, పురుషుల శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతి ఎన్ఎస్వీ గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ వ్యాఖ్యలను వక్రీకరించిన మంత్రి కేటీఆర్

- పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన ఉచిత విద్యుత్ వ్యాఖ్యాలను వక్రీకరించిన మంత్రి కేటీఆర్ మాటలకు స్పందిస్తూ మంగళవారం పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కేటీఆర్ రేవంత్‌రెడ్డి మాటల్లోని పూర్తి సారాంశాన్ని అర్థం చేసుకోకుండా రైతులను, ప్రజలను ఉసగొల్పేలా మాట్లాడుతూ దిగజారిపోతున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సగటున మెజారిటీ ఉన్న రైతులు మూడు ఎకరాలలోపు వారని, ఎకరానికి గంట చొప్పున ఉచిత విద్యుత్ ఇస్తే మూడు ఎకరాలకు మూడు గంటల ఉచిత విద్యుత్‌తో పాటు ఐదు గంటలను కలిపి రాష్ట్రంలో 8గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని వ్యాఖ్యలు చేశారే తప్ప ఉచిత విద్యుత్‌ను ఎత్తేస్తామని రేవంత్‌రెడ్డి మాట్లాడలేదని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, పవర్ ప్రొడక్షన్ ప్రాజెక్టులు నిర్మించింది పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు.

సైబర్ నేరాలపై పోలీసుల కళాజాత

నవతెలంగాణ-రెంజల్

కంప్యూటర్ యుగంలో దూసుకుపోతున్న నేటి సమాజంలో సైబర్ నేరాల వల్ల అమాయక ప్రజలు మోసపోతున్నారని ఎస్సై నారాయణ సింగ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండలంలోని తాడ్బిలోలి గ్రామంలో సైబర్ నేరాలపై కళాజాత నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. చరవాణిలో తమ ఓటీపీ చెప్పాలని బ్యాంకు నుంచి మాట్లాడుతున్నట్లు సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతా పుస్తకాల నుంచి డబ్బులు కాజేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు నుంచి ఓటిపి ఏ బ్యాంకు సిబ్బంది అడగబోరని దీనిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. మూఢనమ్మకాల వల్ల ప్రజలు నేటికీ మోసపోతున్నారని దొంగ స్వాములను నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా పార్టీలకు అతీతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత నరసయ్య, ఎంపీటీసీ చింతకుంట లక్ష్మి, పోలీస్ కళాబృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బోధన్ మున్సిపల్ ఉద్యోగి ఇంట్లో చోరీ



విచారణ చేపడుతున్న పోలీసులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలోని గౌడ్స్ కాలనీలో నివాసముంటున్న మున్సిపల్ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. మంగళవారం ఉదయం బోధన్ పట్టణ ఎస్ఐ పీటర్ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆయన వివరాల ప్రకారం మున్సిపల్ వాటర్ వర్క్స్ ఉద్యోగి మహమ్మద్ రఫీ సోమవారం మధ్యాహ్నం 4గంటలకు శుభకార్యం కోసం సిద్దిపేట్ వెళ్లి మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు తిరిగి ఇంటికి వచ్చి చూస్తే ఇంటి తాళాలు పగల గొట్టి ఉన్నాయి. ఇంట్లో ఉన్న సుమారు పన్నెండు తులాల బంగారం, లక్ష 50వేల నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా ఉత్తమ ఆరోగ్య విస్తరణాధికారిగా వై.శంకర్



అవార్డు అందుకుంటున్న వై.శంకర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఆరోగ్య విస్తరణ అధికారిగా ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మండల ఆరోగ్య విస్తరణ అధికారి యెనుగందుల శంకర్‌ను నగర మేయర్ దండు నీతూ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం చేతుల మీదుగా అవార్డు, మెమెంటో, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రజలలోకి తీసుకెళ్లడంలో అత్యంత కీలక పాత్ర వహించిన వై.శంకర్‌కు ఈ అవార్డు లభించింది. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, కుటుంబ శాశ్వత పద్ధతులు, తాత్కాలిక పద్ధతుల లక్ష్యాలను చేరుకోవడంలో వై.శంకర్ కీలకపాత్ర వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సరిత, మండల వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది శంకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎడపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. నిజామాబాద్ ప్రతిభ ఆస్పత్రి వైద్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైద్యులు వినోద్ కుమార్, హాస్పిటల్ సిబ్బందిచే ఆరోగ్య పరీక్షలు చేశారు. అదేవిధంగా హెూప్ వెల్ హాస్పిటల్ బోధన్ డాక్టర్ ఇర్ఫాన్ అలీ సిబ్బంది చే దంత పరీక్షలు నిర్వహించి రోగులకు పేస్టులు, మందులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షులు మేర్సి, ప్రధాన కార్యదర్శి కదం ప్రకాష్ రావు, జిల్లా 320 జీఈటీ లయన్ కరటూరి సూర్యనారాయణ, రీజియన్ చైర్మన్ లయన్ కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా డైరెక్టరీ డీఎస్ లయన్ శ్యామ్ సుందర్ పహడే తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల మహా ధర్నా విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పెన్షనర్ల ప్రధాన సమస్యలైన ఐ.ఆర్.తో పీఆర్సీ కమిటీని ఏర్పాటు, పెండింగ్ డీఏల విడుదల, నగదు రహిత వైద్యం, అన్ని కార్పొరేట్, ప్రవేట్ ఆసుపత్రులలో అనుమతించడం రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేసి ఇప్పటికీ హెల్త్ స్కీమ్ అమలు కానీ మార్కెటింగ్, గ్రంథాలయ, ఏయిడెడ్ సంస్థలలో నగదు రహిత వైద్యాన్ని అమలు చేయడంతో పాటు పలు ప్రధాన డిమాండ్ల సాధనకై పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో జులై 12వ తేదీ బుధవారం హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు, జేఏసీ నాయకులు శ్రీధర్, మదన్ మోహన్, మార్కెటింగ్ పెన్షనర్స్ సంఘం రాజేందర్, బన్సీలాల్, పూర్ణచంద్రరావు తెలిపారు. మంగళవారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ధర్నాను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి పెన్షనర్‌పై ఉందని వారు విజ్ఞప్తి చేశారు.

ర్యాగింగ్ ప్రమాదకరం



మాట్లాడుతున్న సివిల్ జడ్జి పద్మావతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ర్యాగింగ్ అనే రాంగ్ రూట్‌ల్ వెళ్తే ప్రమాదమే కానీ ప్రయోజనం లేదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఎస్.ఎస్.ఆర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యనభ్యసించే సమయాలలో ఇతరాత్ర సమయాలలో తోటి విద్యార్థులను వేధింపులకు గురిచేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. మానసిక, శారీరక హింసకు పాల్పడితే కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. న్యాయసేవ సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్, నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులను విజ్ఞానవంతులను చేస్తే, ర్యాగింగ్ అధోగతి పాలుచేస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి చట్ట పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలో జీవన విధానం అలవర్చుకోవాలని వారు తెలిపారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, విద్యార్థిని, విద్యార్థులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

సీసీఎస్‌లకు సన్మానం



సీసీఎస్‌లను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ముప్కాల్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-టీ-సెర్ప్ ముప్కాల్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. స్త్రీ నిధిలో డిజిటల్ డాక్యుమెంటేషన్ విధానం, ముప్కాల్ మండల సమాఖ్యను జిల్లాలోనే పైలట్‌గా ఎంపిక చేసిన సందర్భంలో జనరల్ బాడీ మీటింగ్ చేపట్టారు. ప్రభుత్వం అందజేస్తున్న ఋణాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాలకు ఏపీఎం ప్రసాద్ రావ్ సూచించారు. బ్యాంక్ రుణాలు వంద శాతం రికవరీ చేసి మరోమారు ముప్కాల్ మండల సమాఖ్యను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా సీసీఎస్‌లు ప్రణీత, స్వరూప, అన్నపూర్ణలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐకేపీ వీవోఏలు అరుణ, కావ్య, అర్చన, భాగ్యలక్ష్మి, రాధిక, మహిళా సంఘాల అధ్యక్షురాల్లు తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ రెయిన్బో పాఠశాలలో రిలయన్స్ కంపెనీ ఆధ్వర్యంలో చిన్నారులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒకటి నుంచి ఏడవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేయనున్నట్టు తెలిపారు.

14వ రోజుకు చేరిన రైతుల నిరాహార దీక్ష

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట తమ పొలాలకు వెళ్లే రోడ్డు మరమ్మతుల కోసం రైతులు నిర్వహిస్తున్న నిరాహార దీక్ష మంగళవారం నాటికి 14 రోజుకు చేరుకుంది. మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు బుర్ర లింగం, కటికల శ్రీనివాస్, తగిలేపల్లి నరసయ్య, బాలాపురం ఎల్లప్ప, సున్నం శంకర్, షికారు సాయిలు, జమీదార్ గంగాధర్, కొత్వాల్ భూషణ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు నూతన పింఛన్ల పంపిణీ



నూతన పింఛన్లు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కల్లాపూర్ గ్రామంలో రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కాశం సాయిలు ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు నూతన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఒంటరి మహిళలకు పింఛన్లు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యుడు కుమార్, లక్ష్మణ్, కిన్నెర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

- పలు మండలాల వ్యవసాయాధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ఏర్గట్ల

డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు కొత్తగా పాస్‌బుక్స్ పొంది ఇప్పటి వరకు రైతుబీమా చేయించుకోని 18-59 సంవత్సరాల వయసు గల రైతులు వెంటనే ఆయా క్లస్టర్ల ఏఈఓలకు రైతు బీమా దరఖాస్తులు అందజేయాలని డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల వ్యవసాయ శాఖ అధికారులు రాంబాబు, ప్రవీణ్‌కుమార్ వేర్వేరు ప్రకటనల్లో మంగళవారం తెలిపారు. రైతులు పట్టాదార్ పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్, అప్లికేషన్ ఫారం తీసుకుని క్లస్టర్ల ఏఈఓలను కలిసి రైతుబీమాలో ఎన్రోల్ చేయించుకోవాలని సూచించారు.

ఏర్గట్ల : ఇప్పటివరకు రైతు బీమా చేయించుకోని రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల రైతులు తమ పరిధిలోని ఏఈఓలను కలిసి ఎన్రోల్ చేయించుకోవాలని తెలిపారు.

ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్లకై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా సైన్స్ అధికారి కె.గంగాకిషన్



మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి

నవతెలంగాణ-ఆర్మూర్

ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్లకై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా సైన్స్ అధికారి కె.గంగాకిషన్ అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులకు పట్టణంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25లోగా ప్రతి అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ నుండి ఐదు ప్రాజెక్టులను అప్లోడ్ చేయవలెనని, రెండు ప్రాజెక్టుకు బయో సైన్స్, రెండు ప్రాజెక్టులను ఫిజికల్ సైన్స్ టీచర్లు, ఒక ప్రాజెక్టును మాథ్స్ ఉపాధ్యాయులు గైడ్ టీచర్లుగా ఉండాలని అన్నారు. సామాజిక సమస్యలు, వ్యక్తులు, వ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు సూచించే ఐడియాలను అప్‌లోడ్ చేయాలని, ఈ సంవత్సరం నుంచి ఇన్‌స్పైర్ మణక్ ఆప్ కూడా అందుబాటులో ఉంటుందని, విద్యార్థులకు జాతీయ బ్యాంక్‌లలో అకౌంట్ తీయవలేనని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా తప్పనిసరిగా నామినేషన్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నవం ఫౌండేషన్ నుంచి శ్రవణ్, వక్తలుగా రిసోర్స్ పర్సన్‌గా బి శ్రీనివాస్, బి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సమావేశం



సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలో మహిళా సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సట్లపల్లి సవితగణేష్ మాట్లాడుతూ మహిళా సంఘ భవనానికి 5 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ జ్యోతి, వీవోఏలు చిన్నక్క, రోహిత తదితరులు పాల్గొన్నారు. మహిళా భవనానికి 5 లక్షలు మంజూరు చేయించినందుకు సర్పంచ్ సట్లపల్లి సవితగణేష్ సభ్యులు సన్మానించారు.

సిద్దేశ్వర పిరమిడ్ నిర్మాణానికి విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సుప్రసిద్ధ దేవస్థానం సిద్దుల గుట్ట నందు నిర్మిస్తున్న శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానమహా శక్తి క్షేత్రం నిర్మాణం కొరకు రూ.5,00,000 విరాళాన్ని అంకాపూర్ గోదావరి గోల్డ్ సీడ్స్ యజమాని కూనింటి పద్మావతి, శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది సాయి కృష్ణారెడ్డి, పలువురు ధ్యాన ప్రచారకులు పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజా గంగారాంకు విద్యార్థి సేన నాయకులు వెంకటేష్ నాయక్ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను దృష్టిపెట్టాలని విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. క్రమంలో కిషోర్, సాయి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువజన విభాగం మండలాధ్యక్షులుగా సొప్పరి వినోద్



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి యువజన విభాగం మండల అధ్యక్షుడిగా వినోద్ మంగళవారం నియామకమయ్యారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు విక్కీ యాదవ్ వినోద్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

నర్సరీ, సీసీ రోడ్లు పరిశీలన

నవతెలంగాణ-మెండోరా

మండలంలోని చాకిర్యాల్ గ్రామాన్ని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. గ్రామంలో నర్సరీ, సీసీ రోడ్డు పనులు పరిశీలించి, గ్రామ పంచాయతీ పత్రాలను తనిఖీ చేశారు. ఆయనతో పాటు ఎంపీఓ సాయిలు, సెక్రెటరీ ప్రవీణ్, సర్పంచ్ ఎడ్ల లింగు దేవన్న, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కారోబార్ శ్రీనివాస్ ఉన్నారు.

ఇంటి నుంచే మధ్యాహ్న భోజనం



ముప్కాల్ మండలం రెంజర్లలో ఇంటి నుంచి భోజనం చేస్తున్న విద్యార్థులు..



మోర్తాడ్‌లో వసతిగృహంలో భోజనం చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/మోర్తాడ్/ముప్కాల్/ధర్పల్లి

పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వేతనాలు చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెబాట చేపట్టారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలమైయ్యారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్కూళ్లల్లో మధ్యాహ్న భోజనం నిలిచిపోవడంతో విద్యార్థులు ఇండ్లల్లో నుంచే టిఫిన్‌లు తెచ్చుకున్నారు. ఉదయం వేళ వంట కాకపోవడంతో పలువురు మధ్యాహ్నం ఇండ్లకు పరుగులు తీశారు.

ముప్కాల్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటియూసీ, సీఐటీయూ సహా వివిధ కార్మిక సంఘాల నాయకులు మధ్యాహ్న భోజన కార్మికుల తరుపున ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎండీఎం కార్మికులు సమ్మె కొనసాగించారు. దింతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిలిచింది. ఈ సందర్భంలో మంగళవారం రోజు పాఠశాల విద్యార్థులు వారి వారి ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న బోజనాలతో భుజించారు. ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండలంలోని రెంజర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న బోజనాలతో కడుపు నింపుకున్నారు. అదేవిధంగా పలు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఇంటి నుంచి టిఫిన్ బాక్స్ లు తెచ్చుకొని మధ్యాహ్నం బోజనాలు చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు వారి వారి సమస్యలకై సమ్మెకు దిగుతున్న విషయాన్ని విద్యార్థులకు ముందస్తుగా సమాచారం తెలియజేసి, విద్యార్థులు ఇంటి నుంచి వచ్చే సమయంలో టిఫిన్ బాక్స్ లు తీసుకొనిరావాలని ఆయా ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు ముందుగా సూచించారు. ఆయా పాఠశాలల్లో కొంది మంది విద్యార్థులు మధ్యాహ్నం ఇంటికి వెళ్లి బోజనాలు చేసి వచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు..



ధర్పల్లిలో టిఫిన్ బాక్సులు తెచ్చుకొని భోజనం చేస్తున్న బాలికలు



ముప్కాల్ జడ్పీహెచ్ఎస్‌లో..

ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ సీఐ



మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సీఐ

నవతెలంగాణ-ఏర్గట్ల

ఉపాధిహామీలో భాగంగా తడపాకల్ గ్రామంలోని గౌడ సంఘం భూమిలో ఎక్సైజ్ సీఐ గుండప్ప, సర్పంచ్ పత్తిరెడ్డి ప్రకాష్ ఈత మొక్కలను నాటారు. ఎక్సైజ్ సిఐ మాట్లాడు తూ.. నాటిన మొక్కలను గౌడ సంఘం సభ్యులు జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా ఎంపీడీఓ శివ చరణ్, జీపీ కార్యదర్శి శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి

మద్యానికి బానిసై, ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రెడ్డిపేట్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామం నుండి గత 12 సంవత్సరాల క్రితం మండలంలోని రెడ్డి పేట గ్రామానికి వడ్ల రాములు కుటుంబం వచ్చి వడ్రంగి పని చేస్తూ నివసిస్తుంది. వడ్ల రాములు (39) మద్యానికి బానిసై, సోమవారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లి, మద్యం సేవించి రాత్రి 10 గంటల 30 నిమిషాలకు వచ్చాడు. భోజనం చేసి కుటుంబ సభ్యులు నిద్రపోగా, రాత్రి సమీపంలోని లింబయ్య కొట్టం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య వడ్ల శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సీత్లా పండుగ విశిష్టతను పాఠ్యాంశాల్లో చేర్చాలి

డాక్టర్ గుగ్లోత్ శంకర్ నాయక్
నవతెలంగాణ-నవీపేట్

సీత్లా పండుగ విశిష్టతను పాఠ్యపుస్తకాల్లో ప్రచురించాలని డాక్టర్ గుగ్లోత్ శంకర్ నాయక్ మంగళవారం అన్నారు.. దేశాన్ని సశ్యశ్యామలంగా ఉంచాలని ప్రకృతి ఆరాధకులు భారతదేశ మూలవాసులు 12 కోట్ల గోర్ బంజారాలు ప్రతి సంవత్సరం పెద్ద పూషాల కార్తిలో జరుపుకునే సీత్లా-తీజ్ పండగ విశిష్టతను ఔన్నత్యాన్ని చారిత్రక నేపథ్యాన్ని తెలియజేసేలా పాఠ్యపుస్తకాలలో ప్రచురించి భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. అలాగే బంజారా పండగ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు.

వర్షపు నీరు ఆగకుండా చర్యలు



నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని 4వ వార్డులో వర్షపు నీరు ఆగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక నాలుగో వార్డ్ కౌన్సిలర్ ధూప్‌సింగ్ నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం వార్డులో జేసీబీ సాయంతో 'తాత్కాలికంగా డ్రైన్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ జవాన్ మహబూబ్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు మంగళవారం నిరసన చేపట్టారు. టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు వి.దత్తాహరి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు దోమతెరలు పంపిణీ

నవతెలంగాణ-బోధన్ టౌన్

పట్టణంలోని ఆజాంగంజ్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి సహకారంతో మంగళవారం దోమతెరలను పంపిణీ చేశారు. 10 సంవత్సరాలలోపు విద్యార్థులకు దోమతెరలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

కుక్కబొమ్మ ఏర్పాటు.. పంటను కాపాడేటట్టు

● రైతు విన్నూత ఆలోచన



పంట మధ్యలో కుక్క బొమ్మ ఏర్పాటు

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన రైతు సామ రమేష్ రెడ్డి ప్రతి ఏటా పండిస్తున్న పలు పంటల సాగుకు, రక్షణ చర్యల కోరకు విన్నూత ఆలోచనలతో ముందుకు సాగారు. అందులో భాగంగా తను వేసిన పంట రక్షణకై శునకం బొమ్మను ఏర్పాటు చేశారు. తద్వారా పంట సాగుకు ఇబ్బందులు తలెత్తకుండా శునకం బొమ్మను ఏర్పాటు చేయడంతో అటుగా వచ్చే వివిధ రకాల జంతువులు, పక్షుల నుంచి ఈ శునకం బొమ్మ కాపాడుతుందని రైతు అభివర్ణించారు. అది చూసిన పలువురు రైతు ఆలోచనను ప్రసంసిస్తున్నారు.

స్పోర్ట్స్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్పోర్ట్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో ఇంచార్జ్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ నేతకు మంగళవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకాష్, అక్షయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేస్తున్న లింబూరి తేజస్విని

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని దళితవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అదే కాలనికి చెందిన విద్యార్థిని లింబూరి తేజస్విని జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా చేతుల మీదుగా ఈ నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మదిన కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించి ఇప్పటినుండే సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీ యమని అన్నారు. ప్రతి కుటుంబంలోని పిల్లలు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థు లు ఉన్నత చదువులు పూర్తి చేసి భవిష్యత్తులో ఉత్తమ పౌరునిగా తయారు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నవనీత బాసర ఐఐఐటిలో సీటు సాధించడంతో ఆమెను ఘనంగా సన్మానించారు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు కథల పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, ఎంపీటీసీ సవిత, సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, గ్రామ పెద్దలు బుద్దె రాజేశ్వర్, సురేష్ పటేల్, సాలెన్ సంజీవ్, సింగడి పాండు, వార్డు సభ్యులు సరిడే సాయిలు, మాజీ వార్డు సభ్యులు లింబూరి భారతి, ఎస్ఎంసీ చైర్మెన్ లక్ష్మణ్, స్థానిక యువకులు సుభాష్, చంటి, యాదు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోపాలమిత్రకు దళితరత్న అవార్డు

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి గ్రామానికి చెందిన గోపాలమిత్ర గైక్వాడ్ రాము దళితరత్న అవార్డు అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు.